ప్రజాశక్తి
బుధవారం 29 నవంబర్ 2023
5
అల్లూరి సీతారామరాజు

ఆరోగ్య సూత్రాలపై అవగాహన

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలోని బూరువలస గ్రామంలో ఆరోగ్య సూత్రాలపై విద్యార్థులకు మంగళవారం స్ఫూర్తి సేవ సాధన ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సేవ భారత్ కోఆర్డినేటర్ వివి శ్యాంపాల్, ఆనంద్‌లు మాట్లాడుతూ, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చదువుతో పాటు ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం 10 రకాల కిచెన్ గార్డెన్‌కు సంబంధించిన కూర గాయల విత్తనాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవ సాధన సభ్యులు కొండబాబు, ప్రకాష్, ప్రసాద్, దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కో ఆర్డినేటర్

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి పూలే

ప్రజాశక్తి -పాడేరు:దేశానికి మహాత్మా జ్యోతిరావు పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలె వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ విసి హాలులో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి, మహిళో ద్ధరణకు ఆయన కృషి చేశారని కొనియాడారు. ప్రతి మహిళకు ఉన్నతమైన చదువులు చదవాలనే లక్ష్యంతో పని చేశారన్నారు.మహిళల హక్కులు, విద్యా అవకాశాలు కల్పించడం కోసం పని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించి బాలికల విద్యకు పూలే దంపతులు వేసిన పునాది, నేడు ఫలితాలను ఇస్తోందని తెలిపారు. మహిళలు కూడా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ పి.అంబేద్కర్, డిఆర్డిఎ పిడి వి.మురళి, కెఆర్‌ఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి. మురళీకృష్ణ, తహసిల్దార్ చిన్ని కృష్ణ, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, అంటరానితనం, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. విద్యతోనే సమాజంలో సమూలం మార్పులు సాధ్యమని ఆనాడు పూలే చెప్పిన మాటలను నేడు జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చుతున్నారని తెలిపారు. మండలంలోని కొండగోకరిలో మంగళవారం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగటి ముసలి నాయుడు, కినపర్తి సర్పంచ్ శ్రీనివాసు, ఎంపీటీసీ సడ్డా మల్లేశ్వరి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న రంపచోడవరం ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన

- ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీలోని అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని మండలాల సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లతో ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ నాడు -నేడు పేజ్ 2బి ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు, కరెంటు, మరుగుదొడ్లు, పెయింట్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో తల్లుల కమిటీతో తీర్మానాలు చేసుకొని ముందుగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని సూచించారు. అన్ని అగ్రిమెంట్లు వెంటనే అప్లోడ్ చేస్తే తర్వాత ఆయా ఎకౌంట్లకు నిధులు రావడం జరుగుతుందని చెప్పారు. నాడు నేడు పథకం పేజ్ 2బి ద్వారా రంపచోడవరం మండలంలో 76, దేవీపట్నంలో 38, మారేడుమిల్లిలో 22, గంగవరంలో 17, అడ్డతీగలలో 58, రాజవొమ్మంగిలో 65, వై.రామవరం మండలంలో 43 అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో సిడిపిఓలు సంధ్యారాణి, ప్రసన్న లక్ష్మి, లక్ష్మి, విజయ్ గౌరీ, జిల్లా రిసోర్స్ పర్సన్ చంద్రమౌళి, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి

కొనసాగిన సిహెచ్‌డబ్ల్యుల రిలే దీక్షలు

- మద్దతు తెలిపిన అంగన్వాడీలు

ప్రజాశక్తి-పాడేరు: తమను ఆశా వర్కర్లుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏ ముందు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు (సిహెచ్‌డబ్ల్యులు) చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 5వ రోజు కొనసాగాయి. ఈ దీక్షా శిబిరాన్ని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి బాగ్యలక్మి సందర్శించి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల వేతన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లతో సమానంగా పని చేస్తున్నప్పటికీ జీతం చెల్లింపులో వ్యత్యాసం ఉండటం భావ్యం కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ఇటువంటి వ్యత్యాసం లేదని అల్లూరి జిల్లా పాడేరు ఐటిడీఏ పరిధిలో 750 మంది కమ్యూనిటీ వర్కర్లకు ఈ వ్యత్యాసం ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్లు ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వానికి సమస్యలు పరిష్కరించాలని ఎన్నోసార్లు సిహెచ్ డబ్ల్యూ లు ఆందోళనలు చేపట్టినా కనీసం స్పందించలేదని అన్నారు. ఇచ్చే నెల జీతం 4వేలు కుటుంబ పోషణకు సరిపోలేదని, ప్రతి నెలా చెల్లించ లేదన్నారు. ఒకవైపున ధరలు ఆకాశాన్ని అంటు తున్నా సిహెచ్‌డబ్ల్యూలకు ఇచ్చే వేతనం పెరగ లేదన్నారు. యూనిఫాం, సెల్ ఫోన్లు, మెడికల్ కిట్లు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు అంగన్వాడీ సంఘం మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సంఘం కిల్లో పార్వతమ్మ, టి మోదకొండమ్మ, జె.సావిత్రి, కాంతమ్మ, నాగమణి, కే చిన్ని, దుర్గా భవాని, వసంత, సావిత్రీ, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

రహదారి నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పాడేరు:జిల్లాలో మారు మూల గ్రామాలలో రహదారి నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపి జి.మాధవి సూచించారు. మంగళవారం విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశాన్ని వర్చువల్ విధానంలో నిర్వహించారు. ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్సుహాలు నుండి జిల్లా అధికారులు పాల్గొన్నారు. వివిధ శాఖల్లో అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ, అటవీ హక్కు పత్రాల పంపిణీపై ఆరా తీసారు. జిల్లాలో నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులపై అడిగి తెలుసుకున్నారు. అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేసిన భూముల అభివృద్ధి, గంజాయి నిర్మూలించిన భూములలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై ఆరా తీసారు. జగనన్న సురక్షా లో గుర్తించిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. నాడు నేడు పనులను వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ఎంపీ లాడ్స్ పనుల నిర్వహణపై ఎంపిడిఓలకు ఓరియంటేషన్ ప్రాగ్రాం నిర్వహించాలని కలెక్టర్ను కోరారు.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో మారుమూల గ్రామాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. రంపచోడవరం, వై.రామవరం, మారేడు మిల్లి, మండలాల్లో ఏడు రోడ్లు మంజూరు చేసామని చెప్పారు.

ఐటిడిఏ పిఒ వి.అభిషేక్ మాట్లాడుతూ, ఆర్ఓఎఫ్ ఆర్ కింద 1,13, 405 క్లైములు స్వీరించామని 2.76 లక్షల ఎకరాలకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేసామన్నారు. 1,10,630 మంది రైతుల పట్టాలను డిజిటలైజేషన్ చేసామని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ ఎం. పోలినాయుడు, డిఎఫ్ఓ సూర్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఇఇ బి.బాబు, పంచాయతీ రాజ్ పిఐయు ఇఇలు కొండయ్య పడాల్ పాల్గొన్నారు.

చందనను సత్కరిస్తున్న చింతూరు ఐటిడిఎ పిఒ చైతన్య తదితరులు

వెయిట్ లిఫ్టింగ్‌లో చందనకు గోల్డ్ మెడల్

ప్రజాశక్తి-చింతూరు

కర్నూలు జిల్లాలో నిర్వహించిన 67వ రాష్ట్రస్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలో 81 కేజీల విభాగంలో కేజీబీ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న మధు చందన ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. ఈ సంరద్భంగా చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య చందనను శాలువాతో సన్మానించి అభినందించారు. బీహార్‌లో జరిగే జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీకు చందన ఎంపిక కావడం గర్వకారణమని పిఒ తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి గంగరాజు

సింగవరం భూములపై జాయింట్ సర్వే

ప్రజాశక్తి -అనంతగిరి:జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు జాయింట్ భూ ములు సరే నిర్వహించారు. ఏకలవ్య పాఠశాలకు భూములు కేటాయింపు చేయాలని కోరుతూ స్థానిక సిపిఎం జెడ్పీటీసీ దీసరి గంగరాజు నేతృత్వాన ఆ పార్టీ నేతల పిర్యాదు మేరకు మంగళవారం రెవెన్యూ ఫారెస్ట్ భూ సర్వే మండలంలోని నాన్ షెడ్యూల్ గరుగుబిల్లి పంచాయతీ సింగవరం రెవెన్యూ పరిధిలో పూతికవలస, సింగవరం గ్రామాల గిరిజనులు సాగులో ఉన్న భూములను రెవెన్యూ, ఫారెస్ట్ అధికారుల సరిహద్దు రికార్డుల వివాదంపై సర్వే చేపట్టారు. జిల్లా రెవెన్యూ సర్వేయర్ వి.మోహన్‌రావు, అనంతగిరి తహశీల్దార్ రాంబాయి, ఫారెస్ట్ రేంజర్ దుర్గాప్రసాద్‌లు అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు సమక్షాన జాయింట్ సర్వే నిర్వహించారు. రెవెన్యూ, ఫారెస్ట్ రికార్డులు పరిశీలించారు. కలెక్టర్‌కు నివేదిక అనంతరం వారం రోజుల్లో ప్రత్యేక సర్వే నిర్వహించి భూ సమస్యను పరిష్కారం చేస్తామని జిల్లా సర్వేయర్ తెలిపారని గంగరాజు అన్నారు. భూముల వ్యవహారంపై స్పష్టత ఇవ్వవలసి ఉన్నప్పటికీ ఆ దిశగా అధికారులు పరిష్కరించ కపోవడంతో రెవెన్యూ ఫారెస్ట్ భూములు సరిహద్దులు తెలియక సాగులో ఉన్న రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. కొంతమంది భూస్వాములు సరిహద్దు భూములను క్రయవిక్రియలు చేస్తూ ప్రభుత్వ భూములను అడ్డగోలుగా దోచుకుంటున్నారని విమర్శించారు. ఏళ్ల తరబడి సాగులో ఉన్న అమాయక గిరిజనులకు సెంటు భూమి దక్కని పరిస్థితిలో గిరిజనులు కొటు మిట్టాడుతున్నారన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తవ్విటినాయుడు, మాజీ సర్పంచ్ బి.సింహాచలం, మండల సర్వేయర్ తేజేశ్వరరావు వి.ఆర్.ఓ.కోటేశ్వరరావు, టిడిపి నాయకులు శివ స్వామి, గిరిజన సంఘం నాయకుడు ఎన్.సురేష్ ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

ప్రజాశక్తి- చింతపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు, పాడేరు నియోజకవర్గం ఇన్చార్జ్ వంతల సుబ్బారావు తెలిపారు. మండలంలోని గొందిపాకల పంచాయతీ తోటమామిడిలో కాంగ్రెస్ పార్టీ సమావేశం మండల అధ్యక్షుడు లకె వెంకటరమణ అధ్యక్షతన జరిగిన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద ఆదివాసి గిరిజన తెగకు చెందిన తనను గుర్తించి పాడేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టిక్కెట్టు కేటాయించడం సంతోషకరమన్నారు. అట్టడుగున ఉన్న పీవీటిజి తెగకు చెందిన తనను జాతీయ పార్టీ గుర్తించడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఆదివాసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంతల గోపీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి వీరన్న పడాల్ (బాబులు), బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సాగిన కృష్ణ పడాల్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రా సూరిబాబు పాడేరు పట్టణ అధ్యక్షుడు కూడా బాలకృష్ణ, శ్రీనుబాబు, సింహాద్రి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

విద్యాభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత

పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి-కొయ్యూరు

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యాభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తుందని పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. కొయ్యూరు మండలం బలరాంలో రూ.32 కోట్లతో ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు చదువు ఒక్కటే మనం ఇచ్చేటువంటి గొప్ప ఆస్తి అని జగన్మోహన్ రెడ్డి నమ్మిన సిద్ధాంతమని, అందుకే విద్యాభివృద్ధి కోసం బడ్జెట్‌లో అత్యధిక నిధులను కేటాయిస్తున్నారని తెలిపారు. ప్రపంచంతో పోటీపడే విధంగా గ్లోబల్ ఎడ్యుకేషన్ విధానాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.

డౌనూర్ సచివాలయంలో వై ఎపి నీడ్స్ జగన్

కొయ్యూరు మండలం డౌనూరు సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని సచివాలయం పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన పట్టికను మా నమ్మకం నువ్వే జగన్ పేరిట బోర్డును ఆవిష్కరించారు. వైసిపి జెండా ఆవిష్కరణ చేసి ఆ గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమాల్లో డౌనూరు సర్పంచ్ పొట్టిక భవాని, వెంకటలక్ష్మి, వైస్ సర్పంచ్ రాజబాబు, ఎంపీటీసీ బిడిజన అప్పారావు, ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జైతి రాజులమ్మ, వైసిపి మండల అధ్యక్షుడు జల్లి బాబులు, ట్రైకార్ డైరెక్టర్ సుమర్ల సరస్వతి, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, జెసిఎస్ మండల కన్వీనర్ బండి సుధాకర్, వైసిపి నాయకులు గాడి సత్యనారాయణ, గాడి అచ్చిరాజు, పులపర్తి వెంకన్న తాత, గుద్దె గోవింద్, శేఖర్, రీమల గంగాధరం, దొని బాబ్జీ, సడ్డా సావిత్రి, సర్పంచులు కూడా రాజబాబు, వేమల రమణ, శ్రీను, కంటారం వైస్ సర్పంచ్ కాళ్ళ వనంబాబు, పొట్టిక పోతురాజు, సురేష్ గాంధీ, రామ్మూర్తి, నేగుల లక్ష్మీ, నీలాపు నూకరాజు, కోడా లక్ష్మి పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విద్యార్థులు గంజాయికి బానిసలు కావొద్దు

ప్రజాశక్తి -సీలేరు

గంజాయి మత్తుకు విద్యార్థులు బానిసలు కావద్దని జీకే వీధి సిఐ అశోక్ కుమార్ హితవు పలికారు. జీకే వీధి మండలం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ అశోక్ కుమార్, చింతపల్లి ఎక్సైజ్ సీఐ రాజు మాట్లాడుతూ యువ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలను అందిపుచ్చుకోవాలన్నారు. చెడు మార్గాలను విడనాడి మంచి మార్గాల్లో నడిచినప్పుడు మీ భవిష్యత్తు చక్కగా తీర్చిదిద్దుకోవచ్చని సూచించారు. గంజాయి సాగు, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలు చట్టరీత్యా నేరమని, వాటికి విద్యార్థులెవరూ పాల్పడవద్దని చెప్పారు. గ్రామ పరిసరాల్లో గంజాయి సాగు, అక్రమ రవాణా జరిగినా, గ్రామాల్లోనూ విద్యాసంస్థల్లోనూ, ఇతర ప్రదేశాల్లోనూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా పోలీసులకుగాని, జిల్లా గంజాయి కంట్రోల్ రూమ్ నెంబర్ 9381123100 ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. తెలియజేసిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని, తగిన ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని చెప్పారు. గిరిజన యువతకు ఎటువంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని, సమస్యలను నిర్భయంగా చెప్పుకోవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.

చింతూరు : చింతూరు సిఐ అప్పలనాయుడు, చింతూరు ఎస్సై శ్రీనివాస్, ఎస్ఈబ ఎస్ఐ వంశీ కృష్ణ సిబ్బంది కలిసి చింతూరులోని జూనియర్ కాలేజ్‌లో విద్యార్థులకు గంజాయి, మాదకద్రవ్యాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు, ఉత్తమ క్రమశిక్షణ వంటి కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యానభ్యశించి ఉన్నత శిఖరాలకు చేరాలని, చెడు అలవాట్లకు వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవుపలికారు.

మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సమ్మె నోటీసు ఇస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

సమ్మె నోటీసు అందజేసిన అంగన్వాడీలు

ప్రజాశక్తి- కూనవరం

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి సమ్మె చేపట్టనున్నట్లు అంగన్వాడీ కార్యకర్తలు మంగళవారం సమ్మె నోటీసులను కూటూరు పంచాయితీ కార్యదర్శికి అందించారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగ విరమణ చేసిన నాటికి ఉన్న జీతంలో సగం పింఛనుగా చెల్లించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మార్చాలని, మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా జీతం చెల్లించాలని, ఆయాలకు ప్రమోషన్ కల్పించాలని, ఒకే యాప్‌లో అన్ని కార్యక్రమాలు వచ్చే విధంగా యాప్‌ను రూపొందించాలని, పిల్లలకు నాణ్యమైన ఫీడింగ్ ఆహారం ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మె చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు మండల కార్యదర్శి కొమరం పెంటయ్య, సర్పంచు బి.వెంకమ్మ, అంగన్వాడీ వర్కర్లు అన్నపూర్ణ, స్వరాజ్యం, భీమమ్మ, కన్నమ్మ, విజయ, వెంకటలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు

బస్టాండ్ నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-మారేడుమిల్లి

మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించాలని దళిత సమాజ సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బిఎన్ రాజు తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న మారేడుమిల్లి మండల కేంద్రంలో బస్టాండ్ లేక చుట్టు పక్కల నుంచి వచ్చే ప్రజలు, పలు ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో ఉన్న బస్టాండ్ పోలీసు వారి ఆధీనంలో ఉండగా, దానిలో గంజాయి వాహనాలు, ఇతర దొంగ వాహనాలను ఉంచుతున్నారని పేర్కొన్నారు. వెంటనే మండల కేంద్రంలో స్థల సేకరణ చేపట్టి బస్టాండ్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని తహశీల్దాను కోరారు. ఇదే విషయంపై ఎంపీడీవోని వివరణ అడగగా రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి స్థలం సేకరించి చూపిస్తే వెంటనే బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఎ.వీర కిషోర్ తెలిపారు.

తహశీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న దళిత సమాజ సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రాజు తదితరులు

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల దరఖాస్తుల రిజిస్ట్రేషన్‌పై అవగాహన

మాట్లాడుతున్న రవికాంత్, వేదికపై రాఘవేందర్ రెడ్డి, జనార్ధనరావు

ప్రజాశక్తి– సీతమ్మధార : విశాఖ అక్రిడిటేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు ప్రక్రియపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమాచార పౌర సంబంధాల శాఖ వెబ్‌సైట్‌లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ అప్లికేషన్ ఏ విధంగా పూరించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మంగళవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు కేజీ రాఘవేందర్ రెడ్డి, జి .జనార్ధన్ రావు, సొసైటీ అధ్యక్షులు బి.రవికాంత్, కార్యదర్శి యర్రా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. సభ్యులంతా యూనిఫామ్‌గా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే ఉద్దేశంతో అవగాహన కార్యక్రమం చేపట్టామని వివరించారు. ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్‌లో ఎదురవుతున్న ఇబ్బందులపై సభ్యులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వ వెబ్‌సైట్‌లో సొసైటీ సభ్యుల అప్లికేషన్ అప్‌లోడ్ చేసే బాధ్యతను విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ తీసుకుంటుందని, త్వరలోనే వేదికను తెలియజేస్తామని వెల్లడించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ విడుదల చేసిన జిఒను సవరించాల్సిన అవసరం ఉందని సదస్సు అభిప్రాయపడింది.

జిఒ 535/2023లో ఉన్న కొన్ని నిబంధనలు కారణంగా అత్యధిక శాతం మంది జర్నలిస్టులు ఎటువంటి లబ్ది పొందలేరని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి రీత్యా 60 : 40 ప్రాతిపదికన రూపొందించిన నిబంధనను అందరికీ అనువుగా ఉండేలా 90:10 నిష్పత్తిలో చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని, భార్య పేరున గాని భర్త పేరున గాని ఇళ్ల స్థలం, ఫ్లాట్ ,ఇల్లు ఉంటే అనర్హులని వున్న నిబంధనను తొలగించేలా కృషి చేయాలని సమావేశం తీర్మానించింది. 2023లో అక్రిడిటేషన్ లేని జర్నలిస్టులకు గతంలో వున్న అక్రిడిటేషన్ల సీనియార్టీ ప్రాతిపదికన ఇళ్ల స్థలాల కేటాయింపునకు అర్హులుగా చేర్చాలని , ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఇటీవల కాలంలో జగనన్న ఇళ్ల పథకంలో గాని, టిడ్కో ఇళ్లు కానీ పొందినవారు వాటిని రద్దు చేసుకొంటే జర్నలిస్ట్ సైట్స్‌కు అర్హులుగా ప్రకటించేలా సవరణ చేయాలని, ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 నిబంధన అమల్లో ఉన్నందున అక్కడ పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎదురవుతున్న అడ్డంకుల నేపథ్యంలో మైదాన ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాలని నిర్ణయించారు. కార్యక్రమంలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సహాయ కార్యదర్శి ఎం.చిట్టిబాబు, బందరు శివప్రసాద్, అనురాధ, ఉపాధ్యక్షులు కొయిలాడ పరుశురాం, మురళీ కష్టారెడ్డి, కోశాధికారి ఆలపాటి శరత్ కుమార్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బొప్పన రమేష్ , కార్యవర్గ సభ్యులు బి .శ్రీనివాసరావు, పాలికి రవికుమార్, టి . లక్ష్మణరావు,విజయలక్ష్మి పాల్గొన్నారు.

10న మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి –గాజువాక: జాతీయ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్‌నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగనంపూడి రాజీవ్ గాంధీ కల్యాణ మండపంలో వచ్చేనెల 10న ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రత్తిపాటి సురేష్ తెలిపారు. మంగళవారం అగనంపూడి పెద్దమడక వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ జాతీయ చైర్మన్ కాసాల కోనయ్య ఆదేశాల మేరకు వ్యక్తిగత హక్కులపై ప్రజల్లో అవగాహన, చైతన్యానికి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ సమావేశానికి 18 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. విశాఖ జిల్లా చైర్మన్ మోటార్ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, ఉత్తరాంధ్ర రీజనల్ చైర్మన్ ఎలుగుబంటి సత్యనారాయణ, విశాఖ జిల్లా కార్యదర్శి విందుల నారాయణరావు, కోస్తాంధ్ర యూత్ వింగ్ చైర్మన్ ఆర్‌వి నారాయణ, మీడియా ప్రతినిధి ఎస్ఎస్ బాబు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీల రిజిస్ట్రేషన్ షురూ.!

ప్రజాశక్తి–పాడేరు : 15ఏళ్లు నిండిన యువతను క్రీడలలో ప్రోత్సహించడానికి ఆడుదాం–ఆంధ్ర పేరుతో గ్రామీణ/వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన ఐదు క్రీడంశాలలో (క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖో–ఖో) క్రీడలు ప్రభుత్వం నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో క్రీడా పోటీల లోగో, వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సచివాలయాలకు వివిధ క్రీడా పరికరాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ, మండల స్థాయిలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, ట్రోఫీలు, పతకాలు అందిస్తామన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందించటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆడుదాం–ఆంధ్ర క్రీడలకు సంభందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, సచివాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ లేదా 1902 నంబర్‌కు కాల్ చేసి రిజిస్టర్ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

డిఆర్డిఎ పిడి వి.మురళి, కేఆర్ఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి.మురళీకృష్ణ, పాడేరు ఎంపిడిఓ నవీన్, జిల్లా క్రీడాదికారి ఎ. జగన్మోహన్‌రావు, ఎస్జిఎఫ్ కార్యదర్శి పి. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రక్త హీనతపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్

ప్రజాశక్తి–పాడేరు : పిల్లలలో రక్త హీనతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లాలోని ఎంపిడిఓలు, సిడిపిఓలు, ఎంఇఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల 39 వేల మంది పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించగా 25 వేల పైగా రక్త హీనతతో భాద పడుతున్నారని, అందులో 538 మంది అధిక రక్త హీనతతో భాద పడుతున్నందున వారిపై దృష్టి సారించాలన్నారు. వీరు క్రమం తప్పకుండా ఐరన్ పోలిక్ ఎసిడ్ మాత్రలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారిని డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స అందించాలని ఆదేశించారు. ఎంపిడిఓలు సచివాలయం వారిగా సమీక్షలు జరిపి మరణాలకు కారణమయ్యే హెూం డెలివరీలు జరగకుండా, ఆసుపత్రి డెలివరీలు భాధ్యత వహించాలని ఆదేశించారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు కంటి వెలుగు చికిత్సలపై దృష్టి సారించాలన్నారు. పది రోజుల నుండి విధులకు హాజరు కాని మెడికల్ అధికారులను గుర్తించి ప్రభుత్వానికి సరెండర్ చేయాలని పిఒను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎన్.సూర్యలక్ష్మి, డి.ఎం.హెచ్.ఓ జమాల్ బాష, జిల్లా టిబి నివారణాదికారి శ్వేశ్వర నాయుడు, ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు సూరజ్ గనోరే, చైతన్య, ఎంపిడిఓలు, ఎటిడబ్ల్యుఓలు, సిడిపిఓలు, ఎంఇఓలు తదితరులు పాల్గొన్నారు.

గర్భవతుల పై ప్రత్యేక శ్రద్ధ

పాడేరు: ఏజెన్సీలోని రక్తహీనత లోపం ఉన్న గర్భవతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. ఐసిడిఎస్ సేవలపై సమీక్షించారు. టేక్ హెూం రేషన్ పక్కాగా లబ్ధిదారులకు అందించాలని సూచించారు. రక్తహీనతతో బాధపడే గర్భవతులకు సక్రమంగా పోషకాహారం పంపిణీ చేయాలని ఆదేశించారు. సిడిపి ఓ పరిధిలో నెలకు ఎంత మంది గర్భవతులు ఉన్నారని, గర్భవతులకు ఎలా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారని సిడిపిఓలను అడిగి తెలుసుకున్నారు. గర్భవతులకు తప్పని సరిగా నిత్యావసర సరుకులు (టిహెచ్ ఆర్) సరుకులు అందించాలని చెప్పారు. టి.హెచ్.ఆర్ అందుతున్నది లేనిదీ సిడిపిఓలు పర్యవేక్షించాలని ఆదేశించారు. గిరిజన ఆవాసాలు అంగన్వాడీ కేంద్రానికి దగ్గరగా ఉన్నా, దూరంగా టి.హెచ్. ఆర్ అందించాలని చెప్పారు. గర్భవతులు టిహెచ్‌ఆర్ సక్రమంగా వినియోగించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. డీలర్లు, ఎండియు ఆపరేటర్లు సకాలంలో అంగన్వాడీలకు నిత్యావసర సరుకులు సరపరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో 91416 పిల్లలు ఉన్నారని అందరకి ఆరోగ్య పరీక్షలు నిర్విహించాలని చెప్పారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత

ప్రజాశక్తి –నక్కపల్లి: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ విభూషణరావు సూచించారు. మండలంలోని ఉద్దండపురంలో మంగళవారం సాయంత్రం సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తెలియని వారి నుండి ఓటిపి, మెసేజ్, ఫోన్ వచ్చినప్పటికీ స్పందించ వద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఆధార్ నెంబర్ల వివరాలను గోప్యంగా ఉంచాలన్నారు. తెలియని వారు ఫోన్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు ఖాతా వివరాలు తెలియ జేయకూడదన్నారు. రోడ్డుపై ప్రయాణం సాగించేటప్పుడు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. రాంగ్ రూట్లలో డ్రైవింగ్ చేయకూడదని ,అతివేగంగాను, ఫోను లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణాలు సాగించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు .

మినీ గోకులం షెడ్లపై తుది దశకు విజిలెన్స్ విచారణ

ప్రజాశక్తి –కోటవురట్ల: నాటి ప్రభుత్వంలో నిర్మించిన మినీ గోకులం షెడ్ల విచారణ తుది దశకు చేరుకుందని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నర్సింహులు అన్నారు. మంగళవారం ఆయన మండలంలో బికే పల్లి గ్రామంలో అసిస్టెంట్ డైరెక్టర్ సింహాద్రిఅప్పడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పాడిపశువులకు అందిస్తున్న చికిత్సల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది నిరంతరం పశువైద్యశాల అందుబాటులో ఉంటూ రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో చేపట్టిన మినీ గోకులం షెడ్ల నిర్మాణాలపై విజిలెన్స్ విచారణ వివరాలు తెలియజేశారు. 928 మినీ గోకులం నిర్మాణం చేపట్టగా విజిలెన్స్ అధికారులు 770 షెడ్లు నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టారని వీటిలో 588 షెడ్లకు సాయి బాలాజీ కన్స్ట్రక్షన్ ఎకౌంట్లో నగదు జమైనట్లు వెల్లడించారు. 76 షెడ్లకు గానూ 30 లక్షల 62 వేల అదనంగా నిధులు జమ చేశారని, డివిజన్ పరిధిలో రావికవతం, గొలుగొండ మండలాల్లో ఎటువంటి పనులు చేపట్టకుండా 20 మినీ గోకులం సుమారు 19 లక్షలు జమైనట్లు తెలిపారు. పాడి పశువులకు, లేక దూడలకు వ్యాధులు సోకకుండా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు నిరంతరం అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు, రైతు భరోసా కేంద్రాల ద్వారా సిబ్బందిని అందుబాటులో ఉంచామని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఏడి చిట్టి నాయుడు, చోడవరం ఏడి చిన్నమనాయుడు, మండల పశు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ నైపుణ్యానికి ఇన్ఫోసిస్ శిక్షణ

ప్రజాశక్తి –ఆనందపురం: విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యానికి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ నిర్వహిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని నేలతేరు కెజిబివిలో కంప్యూటర్ ఫ్యాకల్టీకి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేందుకు టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ మంచి ప్రోగ్రామ్‌తో ముందుకొచ్చిందన్నారు. స్ప్రింగ్ బోర్డ్ అనే ఉచిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించి, ఈ ప్రోగ్రామ్ ద్వారా 2025 నాటికి 10 మిలియన్లకు పైగా విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించాలని లక్ష్యంగా, విద్యార్థులకు కార్పోరేట్ గ్రేడ్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందన్నారు. ఒక్కసారి ఎన్‌రోల్ అయిన ప్రతి విద్యార్థీ, 6 వ తరగతి నుంచి జీవితకాలం పాటు నూతన టెక్నాలజీస్‌పై శిక్షణ అందుకోవచ్చన్నారు. ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్ ఫ్యాకల్టీతో విద్యార్థులకు లైవ్ సెషన్స్ ఏర్పాటు చేస్తారన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థుల నుంచి ప్రొఫెషనల్స్, పెద్దల వరకు ఎవరైనా ఆసక్తి ఉన్నవారంతా స్ప్రింగ్‌బోర్డ్‌లో పాల్గొనవచ్చన్నారు. ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ వెబ్‌సైట్ లేదా యాప్‌లో విద్యార్థిని ఎలా నమోదు చేసుకోవాలో ఇన్ఫోసిస్ బృందం క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష ఎపిసి శ్రీనివాసరావు, జిసిడిఒ ఖలియాబేగం, కెజిబివి ప్రత్యేక అధికారి చంద్రకళ, ఇన్ఫోసిస్ బృందం , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పద్మనాభంలో సినిమా షూటింగ్


కుంతీ మాధవస్వామి ఆలయం పరిసరాల్లో సాగుతున్న సినిమా షూటింగ్

ప్రజాశక్తి –పద్మనాభం: మండల కేంద్రమైన పద్మనాభంలోని కుంతీ మాధవస్వామి ఆలయంలో మంగళవారం రాజేష్ చిలకవారి నిర్మాతగా, అల్లరి నరేష్. ఫర్యాబ్దుల్లా హీరోయిన్లుగా నిర్మితమౌతున్న చిత్ర షూటింగ్ జరిగింది. అనంత పద్మనాభ స్వామి కల్యాణ పల్లకిని హీరో మోస్తుండగా, అదే సమయంలో ఆలయానికి హీరోయిన్ రావడం, వారి మధ్య ప్రేమ సన్నివేశాలను డైరెక్టర్ మల్లీ అంకం చిత్రీకరించారు. రెండో షెడ్యూల్‌గా విశాఖ పట్నం పరిసర ప్రాంతాల్లో 13రోజులు, అరకులో మరో ఐదు రోజు షూటింగ్ నిర్వహించనున్నట్లు చిత్రవర్గాలు తెలిపాయి. ప్రస్తుతం జరుగుతున్న ఆన్‌లైన్, సైబర్ మోసాలను ఇతివృత్తంగా ఈ సినిమా ఉంటుందన్నారు

ఎమ్మెల్యే చొరవపై అఖిలపక్షం హర్షం

ప్రజాశక్తి –మధురవాడ : ప్రజలకు, సంస్థలకు నష్టం వాటిల్లే ఎటువంటి నిర్ణయాలకైనా తాను పూర్తిగా వ్యతిరేకమని, దీనికోసం ప్రజల పక్షాన నిలబడడానికి తాను సిద్ధమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పిఎసిఎస్ భవన సముదాయాన్ని కూల్చేసి, పెట్రోల్ బంక్ పెట్టాలన్న సహకార శాఖ అధికారులు నిర్ణయంపై సంఘం సభ్యులు, ప్రజల నుంచి పూర్తి వ్యతిరేకత వ్యక్తమౌతున్న నేపథ్యంలో, ఎమ్మెల్యే ముత్తంశెట్టి దీనిపై స్పందిస్తూ ఇటువంటి అనాలోచిన నిర్ణయాలు తీసుకోవద్దని సహకార అధికారులను మందలించానన్నారు. సంఘభవనాల కూల్చివేత ప్రతిపాదన ఆగిపోయిందని, సభ్యులు, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు.

ఎమ్మెల్యే ముత్తంశెట్టి చొరవ, స్పందనపై మధురవాడ అఖిలపక్ష పార్టీల నేతలు హర్షం వ్యక్తంచేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముత్తంశెట్టిని కలిసి సత్కరించి హదయ పూర్వక కతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టిని కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, వైసిపి నేతలు పి.కృష్ణమూర్తి పాత్రుడు, పి.హనుమంతురావు, కుడితి రామారావు, వి సన్యాసిరావు, జగపిళ్లి అప్పలరాజు, పి మూర్తి బాబు, టిడిపి నేతలు పి ఎల్లం నాయుడు, నరసింగరావు, పి ప్రసాద్, ఎన్ ప్రకాష్, పి.ఉమ, బి.పైడిరాజు, సిపిఎం నేత ఎస్ పైడితల్లి, ఇతర అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

షోలో పాల్గొన్న చిన్నారులు

ముగిసిన విశాఖ కిడ్స్ ఫ్యాషన్ ఆడిషన్స్

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ : విజెఆర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ఆధ్వర్యంలో కొత్తపల్లి జ్యోతి కుమారుడు రంజీవ్ స్మారకార్థం విశాఖలో నిర్వహించిన విశాఖ కిడ్స్ ఫ్యాషన్, టాలెంట్ షో ఆడిషన్స్ మంగళవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా విజెఆర్ సంస్థ అధినేత, గ్లోబల్ మిసెస్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఇంటర్నేషనల్ 2023, క్వీన్ ఆఫ్ ఇండియా విన్నర్ జ్యోతి మాట్లాడుతూ 14 ఏళ్లలోపు పిల్లలకు ఆడిషన్స్ నిర్వహించామని, ఆఫ్ లైన్ విధానంలో 120 మంది, ఆన్‌లైన్ విధానంలో 70 మంది ఈ ఆడిషన్స్‌లో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీయడం కోసం ఈ ఈవెంట్ తలపెట్టామన్నారు. 2 – 14 ఏళ్లలోపు వారు పాల్గొన్నారని తెలిపారు. అర్హత పొందిన వారు వచ్చే నెలలో నిర్వహించే ఫైనల్‌లో పాల్గొంటారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు హైదరాబాద్‌లో తరుచు నిర్వహిస్తుంటారని, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో పిల్లలలోని కళాకారులను, వారిలో కళా నైపుణ్యాన్ని, కిడ్స్ ప్రతిభను తెలుసుకోవడానికి ఇవి దోహదం చేస్తాయని అన్నారు. ఇక్కడ విజేతలుగా నిలిచినవారు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి కిడ్స్ ఫ్యాషన్, టాలెంట్‌షోలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తారని ఆమె తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారికి వస్త్రాలంకరణ, ఫొటోషూట్‌లతో పాటు విజేతలకు ట్రోఫీ, సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తామన్నారు. ఇంకా విశాఖ కిడ్స్ ఫ్యాషన్, టాలెంట్ షోలో పాల్గొనాలనుకునేవారు డిసెంబర్ 15లోపు తమను 7386153282 ఫోన్ నెంబరులో లేదా anc.web2024@Gmail.com లో సంప్రదించాలని కోరారు.

నాటుసారా బట్టీలపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి–రాజవొమ్మంగి : మండలంలోని కిర్రాబు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో నాటు సారా తయారీ బట్టీలపై పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ తెలిపిన సమాచారం ప్రకారం... కిర్రాబు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో అక్రమంగా సారాబట్టీ నిర్వహిస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు సీఐ షేక్ బాజీలాల్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎస్.వెంకయ్య, సిబ్బంది మంగళవారం దాడులు నిర్వహించారు. సారా తయారీకి ఉపయోగించే 350 లీటర్లు బెల్లం ఊటను ధ్వంసం చేశారు. సారా బట్టీ నిర్వహిస్తున్న బోయపాడు గ్రామానికి చెందిన వంతల మాకాడ రాంబాబు, రెడ్డి మంగారావులను అరెస్టు చేసి, వారి నుండి 20 లీటర్లు నాటుసారా, సారా తయారీకి ఉపయోగించే పాత్రలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపరిచారు.

'విద్యార్థి మేలుకో' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి–మారేడుమిల్లి : విద్యార్థి మేలుకో.. భవిష్యత్ కాపాడుకో.. నినాదంతో టిఎన్ఎస్ఎఫ్ రూపొందించిన వాల్ పోస్టర్‌ను శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు సమక్షంలో కాకినాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పల్లాల రాజ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 'ఫస్ట్ ఓట్ ఫర్ టిడిపి' అనే వినూత్నమైన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఓటు హక్కు గురించి, విద్యా వ్యవస్థను ఏ విధంగా భ్రష్టు పట్టించారనే విషయంపై యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో విద్యార్థులు, నిరుద్యోగులు వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు కుమార్, ఆదివాసీ విద్యార్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.అర్జున్ రెడ్డి, ఎమ్ఎమ్.రాజు, కె.బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సమీక్షకు ప్రభుత్వ శాఖాధిపతుల గైర్హాజరు

ఎపి టూరిజం నుంచి రిసెప్షనిస్టు హాజరు

నివ్వెరపోయిన పార్లమెంట్ సభ్యురాలు, దిశా కమిటీ ఛైర్‌పర్సన్ గొట్టేటి మాధవి

ప్రజాశక్తి – గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖలో పాలనాధికారుల తీరును చూసి అరకు పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ ఛైర్‌పర్సన్ గొట్టేటి మాధవి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తొలిసారి నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమీక్ష (దిశా)కు ఆమె ఛైర్‌పర్సన్ హోదాలో హాజరయ్యారు. ఆదిలోనే హంసపాదు అన్న చందాన పలు శాఖల అధికారుల గైర్హాజరు ఆమెలో ఆగ్రహాన్ని రప్పించింది. శాఖల వారీగా ఆమె సమీక్ష ప్రారంభిస్తూ ఎపి టూరిజం శాఖ ప్రగతి నివేదిక తెలియజేయాలని పిలవగా ఆ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న రిసెప్షనిస్టు నిల్చొన్నారు. 'ఇదేమిటి.. రిసెప్షనిస్టు రావడమేమిటి?' అంటూ ఆమె నివ్వెరపోయారు. టూరిజం శాఖలో ఏం జరుగుతుందో చెప్పాలని కోరగా ఆయన నీళ్ళు నమిలారు. దీంతో ఆమె అధికారులేమయ్యారు ? అని ప్రశ్నించగా వేరే సమావేశానికి జెడి వెళ్లారని బదులిచ్చారు. ఆ తర్వాత స్కిల్ డవలప్‌మెంట్ అధికారులున్నారా ? అని ఆమె అడగ్గా ఎవ్వరూ సమావేశంలో కానరాలేదు. మూడు నెలలకోసారి జరిగే సమావేశానికి రాకపోతే ఎలా అంటూ ఆమె విస్మయానికి లోనయ్యారు. అజెండా వారం రోజుల క్రితం ఇచ్చినా కనీసం నోట్స్ కూడా పంపలేదని సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ సిఇఒ పోలినాయుడు మండిపడ్డారు.

అధికారుల గైర్హాజరుపై ప్రశ్నిస్తున్న ఎంపీ మాధవి

ఆ తర్వాత వరసగా అటవీ శాఖ, ఐసిడిఎస్, జిల్లా పంచాయతీ కార్యాలయం, గనులశాఖ, హౌసింగ్, జివిఎంసి ఇంజినీరింగు పనులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఎపిఇపిడిసిఎల్, విద్య, డిఆర్‌డిఎ, స్వయం సహాయక సంఘాలు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, డ్వామా, జిల్లా పౌర సరఫరాల శాఖ, చీఫ్ ప్లానింగ్ విభాగం తదితర అన్నింటిపైనా సమీక్ష చేశారు. ఈలోగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సమావేశంలో జాయిన్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో పక్కాగా అమలు చేయాలని సంబంధిత శాఖలకు కోరారు. కేంద్రానికి అనుబంధంగా ఎపిలో ప్రాజెక్టులు, ప్రతిపాదనలు, ప్రగతి అంశాల సమీక్ష ఈ సమావేశంలో చర్చ జరుగుతుందని, వచ్చే సమావేశానికి ఎటిఆర్ నివేదికలతో రావాలని సూచించారు. ఎపి టూరిజం అధికారి రాలేదనగానే కలెక్టర్ స్పందిస్తూ విభాగాల అధిపతులు మాత్రమే హాజరు కావాలని స్పష్టం చేశారు. రీజనల్ డైరెక్టర్‌కు ముందే సమాచారం ఉందని, అనుమతి ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.

బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి

ప్రజాశక్తి – కలెక్టరేట్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాల్య వివాహాలను నిర్మూలిస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం, రెవెన్యూ, పోలీసు, విద్యా శాఖ, వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని జిల్లాల్లో బాల్య వివాహాల నిలుపుదలకు విశేష ప్రణాళికలతో అడుగులు వేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ జిఒలు 31, 39 సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులకు శక్తివంతమైన అస్త్రాలు వంటివన్నారు. వార్డు వాలంటీర్లను సమన్వయపరుస్తూ బాల్య వివాహాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. చట్టాలు, శిక్షలు, అపరాధ రుసుములు, వివాహాలు జరిగితే తలెత్తే అన్ని రకాల అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.వెంకటేశ్వరి, జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షురాలు ఎంఆర్ఎల్.రాధ, జిల్లా బాల్య సంరక్షణాధికారి బిహెచ్.లక్ష్మి, డిఎల్‌డిఒ కో–ఆర్డినేటర్ ఎం.ప్రసాద్, వివిధ మండలాల విద్యాశాఖాధికారులు, దిశా పోలీసు అధికారి కాంతారావు, సిడిపిఒ శ్రీలత, పిఒఐ సిఎం.రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిలుపుదలలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల పాత్రపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కొనసాగుతున్న ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి – కలెక్టరేట్ : ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు భూములు ఇచ్చిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నక్కా లక్ష్మణరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 969వ రోజుకు చేరాయి. దీక్షల్లో టిఎన్‌టియుసి నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రజా ధనంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా ప్రైవేటుపరం చేయడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో పొక్కల కృష్ణ, ఆది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిహెచ్.శ్రీనివాసరావు

గిరిజనాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

ప్రజాశక్తి–రంపచోడవరం : ఏజెన్సీలోని గిరిజనలను అభివృద్ధి చేయుటకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ కంపెనీలు ముందుకు రావాలని రంపచోడవరం ఐటీడీఏ ఎపిఒ జనరల్ సిహెచ్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పిఎంఆర్సి సమావేశపుహాల్లో క్రాప్ జోన్ ఆగ్రో ఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన పుల్లల పొయ్యిలు వాడకంపై అవగాహన సదస్సుకు ఎపిఒ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్యాస్ కలెక్షన్ లేని వారిని నాలుగు పుల్లలతో వంటలు తీసుకునే విధంగా సుమారు లక్ష పొయ్యిలు ఏర్పాటు చేయడం పట్ల క్రాప్ జోన్ సంస్థను అభినందించారు. క్రాప్ జోన్ మేనేజింగ్ డైరెక్టర్ సాయిబాబా మాట్లాడుతూ కుటుంబానికి రూ.3వేలు ఖరీదు చేసే పుల్లల పొయ్యిలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ పొయ్యిలు ఏడు సంవత్సరాల వరకు పనిచేస్తాయని, ఆ తర్వాత మళ్లీ పొయ్యిలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పుల్లల పొయ్యిలు గ్యాస్ కనెక్షన్ లేని వారికి మాత్రమే అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్, గొడౌన్ ఇంచార్జి అచ్చారావు, రంప సర్పంచి సిహెచ్ శ్రీదేవి, 11 మంది మండల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఎటిఎ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి–చింతూరు : ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఎటిఎ) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామల సుబ్బయ్య కోరారు. చింతూరులో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎహెచ్ఎస్ నల్లకుంట పాఠశాల ప్రాంగణంలో ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆదివాసీ చట్టాలు, జీవోల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏటిఏ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, చింతూరు మండల కమిటీ సభ్యులు రవి, వినోద్, మధు, రత్తయ్య భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థల కేటాయింపులు చేస్తున్న అధికారులు

చంద్రయ్య వారసులకు ఇళ్ల స్థలాలు

ప్రజాశక్తి – కొయ్యూరు : స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన నేత ద్వారబంధాల చంద్రయ్య వారసులకు సోమవారం మండలంలోని చీడిపాలెం గ్రామంలో ఇళ్ల స్థలాలను కేటాయించారు. స్థానిక పంచాయతీ సర్పంచి నత్తూరు సోమన్నదొర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీఆర్వో మరియమ్మ, గ్రామ సచివాలయ సర్వేయర్ పాల్గొని, ఆరు కుటుంబాలకు ఒక్కొక్కరికీ 2 సెంట్ల చొప్పున స్థలాన్ని కేటాయించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు, స్వాతంత్ర సమరయోధుడు ద్వారబంధాల చంద్రయ్య వారసులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని రెవెన్యూ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్దలు పలువురు పాల్గొన్నారు.